చిన్నకథ

మధ్యాహ్నం ఒంటి గంట — అంటే టిఫిను వేళ కావస్తుంది.

పెన్సిలు చెక్కుతున్నవాడెల్లా — విశ్వనాథం ఆ పనిని హఠాత్తుగా ఆపేసి, తన కెదుటి వరుసలో మూడు టేబిళ్ల తర్వాత కూర్చుని తదేక దీక్షతో, నుదిటిమీద పొగవుతున్న స్వేద బిందువుల్ని సైతం తుడుచుకోకుండా ఏదో రాస్తున్న రమణి వైపు చూశాడు.

"ర — మ — ణి' — ఎంత చక్కటి పేరో!' — అనుకున్నాడు.

రాస్తున్న కాగితంమీద ఒక్క చెమట బొట్టు పడింది. హటాలున రమణి పైకెత్తి డ్రాయర్లోని రుమాలు తీసి మొహం తుడుచుకుంది. పైన తిరుగుతున్న ఫేన్‌కేసీ, గోడమీద — 'ఇంకో పదు నిమిషాల్లో ఒంటి గంట కొడతానం' టున్న గడియారంకేసీ చూసి, కాగితం మూడబోతూ, ఆగి, విశ్వనాథాన్ని చూచిరది.

వెంటనే విశ్వనాథం అతి తీవ్రంగా పెన్సిలు చెక్కడం- మొదలెట్టాడు.

రమణి పెదవులమీద చిరునవ్వు మెరిసింది. వెంటనే జాగ్రతతో చుట్టుప్రక్కల చూచుకుంది. ఎవరి పనుల్లో వారు నిమగ్నులు అయి వున్నారు. 'హమ్మయ్య! . . . వెధవ ఆఫీసు . . . అంతా కుక్కలకి మర్లే కాచుకుని కూచుంటారు. ఇంతమందిలోనూ ఆ విశ్వనాథం ఒక్కడు ఎంతో చమువుగా వుంటాడు. మళ్లీ మర్యాద అతిక్రమించి కనీసం చూడనయినా చూడడు' అనుకుంది—

ఆ తలవుపు విశ్వనాథానికి తెలిసిపుంటే— గతానికీ కాగితానికీ ఒక్క 'క' యే తేడా అనుకునేవాడెల్లా — ప్రేమ గీతాలూ కావ్య ఖండికలూ, ప్రణయ నాటికలూ ఆకువుగా అప్పగించే వాడు.

'అయినా ఆ దరిద్రుడికి ఎంత పొగరూ! ఎంత ఆఫీసరయితే మాత్రం తనతోబాటు 'పిక్‌నిక్'కు రమ్మంటాడా . . . ఛీ ఛీ ఎంత అవమానం! దుర్మార్గుడు ట్రయినింగయిపోయి ఇక్కడినుంచి ఎపుడు తగలడతాడో — అయినా మరోసారి ఇలాటి వేషం లేస్తే తిన్నగా మేనేజరు ముందు నుంచోబెడతాను . . . " అనుకుంటూంది రమణి.

ఈ అనుకోవడానికి శబ్దం వుండివుంటే—

"విశ్వనాథం అన్న పాతికేళ్ల కుర్రాడు ఫలానా కంపెనీ డిప్యూటీ మేనేజర్ ఆర్. కె. రావు. బుర్ర బద్దలు గొట్టాడు" — అని మరుసటి రోజు పత్రికలో వచ్చేది.

. ఒంటి గంట కొట్టింది హాల్లో గడియారం. గుమాస్తాలు కలాల్ని టేబిళ్లమీద పడుకోబెడుతున్నారు.

"ఆర్. కె. రావ్ ఐ. ఏ. ఎస్. డిప్యూటీ మేనేజర్ అన్న బోర్డున్న గది లోపల సదరు ఆర్. కె. రావ్‌గారి ఎడమ చేతిమీద వాచీ ఒంటి గంట చూపబోతున్నది.

ఒంటి గంట చూపబోతున్న వాచీవున్న చేయి వున్న రావుగారు సోఫాలో — 'రొమాంటిక్'గా — అంటే — అచ్చం వెండి తెరమీద బంగారు తారడిలా చేరగిలబడి, ఆఫీసరుతనం నుండి పురుషత్వంలోకి జారి . . . 'ఆ అలా అయిందా?" అన్నాడు. ఒరదికి ఉద్దే.. శించబడని చిరునవ్వులో.

"అవడం—ఏమిటండీ...మే నడిగిందానికి అయిదు నిముషాలనుండీ సమాధానం చెప్పరేం? రావుగారి జాబువున్న వాటివున్న ఎక్షమచేతికి అంది అందని దూరంలో, పనిట కొంగుతో ముళ్లువేస్తూ, విప్పుతూ, అడుకొంటున్న మాధురి.

"ఏమిటీ నువ్వడిగింది...?" అంటూ వాచీవున్న చేయి పనిట కొంగున్న చేతిని తీసుకుంది.

"అదేనండి—మా హెడ్‌క్లర్కు—ఈ 'స్టేట్‌మెంట్' రేపు సోమవారం సిద్ధమవాలట. అందుకని తేపాదివారంనాడు పిక్నిక్ అయినా ఏమిచేయాలంటాడూ—"

"అబ్బబ్బ. .ఆఫీసు గొడవ అలా పనిమీద—" అంటూ చూపివున్న చేత్తో ఆమె వడుముమీద పిట్టి దగ్గరకు లాక్కున్నాడు రావు ఐ.ఏ.ఎస్

"వదలండీ... ఎవరయినా వస్తారూ—"

"ఏడిశారులే.. అయితే ఆ హెడ్‌క్లర్కుతో నే చెబుతా గానీ—ఒక్క షరతు మీద—"

"ఏమిటది?"

"ఎల్లుండి శని, ఆదివారాలు భీమ్లీకి రావాలి."

"అమ్మయ్యో! ఎంత ఆశో....?"

"ఏం?"

"మా అన్నయ్య వుంటాడే—"

"పోయిన నెల సింహాచలం వచ్చావుగా! అంత బ్రతిం 'చిర్కా'తో వారం-వున్నావుగా నాతో?"

"అపుడంటే ఏదో అబద్ధమాడాను!"

"ఇపుడు కూడా...."

"అబ్బబ్బ.... ఎపుడూ మీతో వచ్చిన చిక్కే ఇది.. ..."

సన్నటి, తెల్లటి, మెత్తటి, వెచ్చని ఆమె వడుము మీది వేలిని తీయకుండానే రావు లేచి ఎల్తోబోతుండగానే ఎతడి చేతిని వదిలించుకుని బయటికి దూసుకుపోయింది మాధురి.

అలా దూసుకుపోయి గది గుమ్మంలో తెర తొలగించి బయటి కడుగుపెట్టిన మాధురికి సరిగ్గా ఆ క్షణాన్నే ఒక ఫైలుతో లోపలికి పోబోతున్న వెంకట్రావు మోచేయి తగిలింది.

వెంకట్రావు 'సారీ' అని డిప్యూటీ మేనేజర్ గదిలోకి వెళ్లిపోయాడు.

అతడి వైపు నిలబ్బ చూచే పతివ్రతలా చూచి తన సీటు కెళ్లి కూచుంది మాధురి. శనివారాని కింకా ఎన్ని గంట లున్నాయని గణించసాగింది మాధురి.

గదిలో కెళ్లిన వెంకట్రావును చూచి డిప్యూటీ మేనేజర్ రావు మండివడ్డాడు.

"నాన్‌సెన్స్! ఒంటి గంట కేం ఫైలయ్యా! నేనూ మనిషినేనా..... నాకూ టిఫీనూ గట్రా వున్నాయా....."

"మేనేజర్‌గారి కేంప్ బేగ్‌లో ఇవాళ ఇది వెళ్లి తీరాలని పొద్దున తమరే కదండీ అన్నారూ"

"సరే సరే.... అక్కడ వుంచి వెళ్లు—"

ఒకటి ఒకటి రెండూ అయినా, కొన్ని నందర్భాలలో మూడు కూడా కావచ్చునని, అవమన్న దనీ ఎరిగిన వెంకట్రావు ముసిముసి నవ్వులతో బయటి కొచ్చాడు.

"హాం! ఫన్నీ గర్ల్స్! వస్తానా అనేసరికి అదేమో...మొహం ఇంత చేసుకొని వెళ్లిపోయింది. అయితే, ఇది మాత్రం జీవితంలో సుఖం తెలుసుకున్న వ్యక్తి..." అని పొలికలలో నిమగ్నుడయాడు రావు.

* * * *

అసలు—ఆఫీసరనేసరికే గుమాస్తాలూ, సిరా మరకలూ, బూజుపట్టిన ఫైళ్లూ, విరిగిపోయిన కుర్చీలూ వున్న దృశ్యం మనోనేత్రాల ముందు తయారయి కూచూంటుంది.

కానీ మన కథలో కొచ్చే ఆఫీసు అలాటి ఆఫీసు కాదు సుమండీ! బోలెడు బేషుగ్గా వుంటుంది. అంటే గుమాస్తాలూ సిరా మరకలూ, లేవని కాదు. కాని, వాటితో బాటు ఆ ఆఫీసుకు రెండు ఆకర్షణీయమైన అంశాలు అమరినాయి. మొదటిది—వాల విశాలమూ, సదుపాయమూ అయిన ఆఫీసు భవనం. రెండోది—రాజధాని మహానుభ మధ్యలో 'మీ అభిమాన గాయకి' సిలోన్ సంగీతం లాగున అక్కడ పని చేసే నలభై చిల్లర గుమాస్తాలలో మిలమిల మెరిసిపోతూ గుమాస్తాలకు 'గుమాస్తా' అనే పేరు తీసేసి-పేరే పేరు పెట్టాలనిపించేటి ఇద్దరు ఆడ గుమాస్తాలు.

వారికో తెల్లగా, కాస్త బొద్దుగా,గుండ్రటి మొహంతో, సాధారణంగా లోపలి వస్త్రాలు కనుపించే లేతరంగు ఉల్లిపొర వస్త్రాలతో, కాలి నడకలో, చేతి విసురులో మోజ ఉంపులో నాట్యం

ముసలివారికి, వ్యాధిగ్రస్తులకు, వికలాంగులకు సేవజేసే నర్సుల వృత్తి ఉత్కృష్టమైనదిగా ఆదినుంచీ భావించబడుతున్నది. ఇండియాలో గ్రామసీమలలోనే నూటికి 80 వంతుల మందికిపైగా ప్రజలు వుంటున్నందున, గ్రామాలలో నర్సుల అవసరం ఎక్కువని భావించబడుతున్నది. పంజాబు రాష్ట్రంలోని ఒక గ్రామంలో నర్సు పిల్లలకు పాలుపట్టే పద్ధతిని తల్లికి నేర్పుతున్నది

స్వయం కృతం

రచన

రంగారావు

అసలు రావు. కాని నెమ్మదిగా మాట్లాడుతుంటే ఆమె వీణగా వినిపిస్తుంది. ఆమె బి.ఏ.ఫైయిల్డ్, టైప్‌రైటింగ్ రాదు. ఆమె కుమారి రమణి.

ఇద్దరూ ఆడవారు గనుక మాధురీ, రమణుల అభిరుచుల్లో అనురాగాల్లో, ద్వేషాల్లో పోలిక లున్నాయి. కాని, ప్రపంచంమీద ఏ ఇద్దరు వ్యక్తులు ఒకరి నొకరు పూర్తిగా పోలి వుండరు గనుక వారి మధ్య బోలెడు వ్యత్యాసా లున్నాయి.

వీరిని మినహాయించితే మిగిలే ఆ ఆఫీసులోని నలభై ఇద్దరు గుమాస్తాలలోనూ, రెండు మూడేళ్లలో రిటైరు కానున్న కురువృద్ధులు ముగ్గుర్నీ, హార్లిక్సూ పెప్సిలిన్లతో సతమత మౌతూ 'సారెగదిలోని రోమాన్సు'ను నెమరేసుకుంటున్న మధ్య వయస్కులు పది మందినీ, అవుడవుడే పెళ్లిళ్లు చేసుకొని తమ తమ భార్యల్లోనే రాధనూ, రతీదేవినీ వరూధినీ, వాత్సాయినుడి ఆదర్శ సతినీ చూచుకొని ఆనందిస్తున్న యువక భక్తులు దాదాపు ఇరవై మందినీ తీసేస్తే ఈ రమణీ మాధురీలను కేవలం తోటి గుమాస్తాలగా మాత్రమే కాక, అంతకన్న ఎక్కువ భావనలతో హృదయ స్పందనలతో, వారి కొంగేస్వర్గంగా, వారిపిలేరే మలయ మారుతంగా ఎరిగణించే బ్రహ్మచారి గుమాస్తాలు తొమ్మిది మందిలోను కిధకు పనికొచ్చే వాళ్లు ఇద్దరే.

ఫానాయకుడి లక్షణాలు విశ్వనాథంలోనూ, ఉప నాయకుడి లక్షణాలు వెంకట్రావులోనూ మూర్తీభవించాయి.

మళ్లీ విశ్వనాథానికీ, వెంకట్రావుకూ మధ్య స్నేహా మురగిందేమీ లేదు. పైచెప్పు వారి ఎద్దతులు మార్క్సిజమూ, మహాత్మాయిజమూలా వుంటాయి.

* * * *

"అయితే, ఎల్లుండి ఆదివారం ఆఫీసు రావాలంటారు—"అన్నాడు వెంకట్రావు ప్రతి పక్ష నాయకుడి ధోరణిలో.

"అదిగో మళ్లీ ఆ ప్రశ్న వేస్తాడూ—"

"ఎందుకు రావాలీ లంట ?"

"పనుందయ్యా మహానుభా, ఆ స్టేట్‌మెంట్ గనుక సోమవారం పొద్దున మేనేజర్ కలకత్తానుండి తిరిగివచ్చే సరికి టేబిల్‌మీద లేకపోతే బండబూతులు తిడుతాడో -అని ఘోషిస్తుంటే విన్పించుకోవేం ?"

"పనుంటే సెక్షన్‌లో వున్న నల్గురమూ చేయాలిగా."

"నిన్టేనంగా—!"

"మరయితే అందరినీ రమ్మని చెప్పండీ!"

"చెప్పానుగా."

"అందరూ వస్తున్నారా?"

"ఆ!"

"అందరూ—అంటే నలుగురూ వస్తున్నారా?' అని నొక్కి ప్రశ్నించాడు వెంకట్రావు.

"స్వ....రావుంద్రా....ఇంకో ఏడాదిలో రిటైరవబోయే వాడిని-న న్నైందు కిలా ఇరుకుపెడతారు నాయనా? అందరూ అంటే తరిగమ్మా ఇద్దరూ వస్తున్నారు, నేనూ వస్తున్నాను. ఇహ ఆ అమ్మాయి కేదో పనివుందిట. రావడానికి వీల్లేదుట!" అన్నారు క్లియరెన్స్ సెక్షన్ హెడ్ క్లర్కు ప్రకాశమూర్తిగారు.

"హుం...మేనేజరే, డిప్యూటీ మేనేజరే ఆడదయితే నేనూ ఆఫీసుకు రాకుండానే జీతం తెచ్చుకునే వాణ్ణి" అన్నాడు వెంకట్రావు ఆ పాటికే స్పెచలీ పర్మిషన్‌మీద ఇంటికెళ్లిపోయిన మాధురి ఖాళీ టేబిల్‌వైపు చూస్తూ.

ఎలాగయితేనేం—ఈ మొండిఘటం అదివారం ఆఫీసుకి రావడానికి ఒప్పుకున్నట్లేనని ప్రకాశమూర్తి సంతృప్తి చెందారు. ఆ సెక్షనులోని మిగతా ఇద్దరు గుమాస్తాలలో క్రొత్త వాడికి వెంకట్రావు డ్రైలాగు తాలూకు విడుపులు బొత్తిగా 'ఇది' కాకపోతే, పాత గుమాస్తా అతడికి మాధురి ఖాళీ కుర్చీనైనా, డిప్యూటీ మేనేజర్ గదినైనా చేతులూపుతూ టీకా తాత్పర్యం చెప్పసాగాడు.

నాలుగు రేటిళ్ల కవుల విల్స్ సెక్షనులోని రమణి ఈ రభస నంతటినీ తలెత్తకుండానే ఎన్నది. అంతా అయిం తర్వాత విశ్వనాథంవైపు తెండుసార్లు చూచింది. రెండోసారి అతడి చూపు లామెను సగం దారిలో కలుసుకునేసరికి ఆమె కాస్త సిగ్గుపడింది.

పది నిముషాల తర్వాత ఏదో లెటరు పట్టుకుని విశ్వనాథం లామె టేబిలు దగ్గరి కొచ్చాడు.

"ఏమండీ—రిమైండర్ తాలూకు ఒరిజినల్ లెటరు మీ దగ్గరుందేమో కాస్త చెబుతారూ?" అన్నాడు విశ్వనాథం చాల మృదువుగా.

రమణి మాట్లాడకుండా తన డ్రాయరులో నుంచి లెటర్స్ ఫైలు తీసి వెదకసాగింది. విశ్వనాథం ఆమె మెడ నంటిపెట్టుకున్న సన్నటి బంగారు హారాన్ని చూస్తున్నాడు. ఆమె వెంటనే పమిటలో మెడను పూర్తిగా కప్పుకుంది. విశ్వనాథానికి చెంపమీద కొట్టినట్లయింది.

"ఇదేనా చూడండీ!" అంది రమణి కంచు గంటలా. విశ్వనాథం చూచాడు.

"అబ్బే—ఇది "కాస్మెటిక్స్"దీ. నాకు 'హార్డ్ వేర్' ఐటెమ్స్ మీది లెటర్ కావాలి."

"ఓహో—ఉండండయితే" అని రమణి లేచి వెళ్లి హెడ్ క్లర్క్ టేబిల్‌మీదనుండి మరో ఫైలు పట్టుకొచ్చింది. "ఇందులో చూస్తానుండండి" అంది.

"మీరు 'డిస్టర్బ్' అవడం ఎందుకూ, ఆ ఫైలిలా తెండి. నేను వెతుకుతానూ—" అని ఆ ఫైలును లాక్కోబోయిన విశ్వనాథం అరచేయి పెకెందుతో సగం పాలం రమణి చేతివేళ్లమీద వ్రాలిపోయింది.

కేవలం ఎలెక్ట్రిక్ షాక్ కొట్టినట్లు కాకపోయినా మరో రెండుసార్లు అలా తగిలితే బాగుండు నన్నింపింది విశ్వనాథానికి. కాని, ఆమె ఏమనుకుంటుందోనని భయపడి 'సారీ' అన బోయి ఆమె మొహం చూశాడు. కోపం లాటిదేమీ అక్కడ కనపడకపోయేసరికి 'సారీ' అనడం కేవలం దుర్మార్గతనం అవుతుందని ఆ ఫైలు పట్టుకుని తన స్థానం చేరుకున్నాడు.

కాసేపటి ల్లా డిప్యూటీ మేనేజర్ గారి 'టూర్ ప్రోగ్రామ్' కాపీ సాక్ క్లర్కుకందింది.

"డిప్యూటీ మేనేజరుగారు శుక్రవారం రాత్రి భీమ్లీ చేరుకుని అక్కడ శని,ఆది వారా లుండి, కంపెనీ తాలూకు గిడ్డంగులను తనిఖీ చేస్తారు"ని రాసిపింది ఆ ప్రోగ్రామ్.

"—ఒప్పు మూడు 'గౌంప్సుప్సు'లు ఏమాడు దానికి రెండు రోజులా ?"

"అయిన కేమండీ అప్పుడు బాతరుమూ! ట్రయినింగ్ పీరియడ్ అయిపోగానే ఇంకో నెల రోజులో వెళ్లిపోతాడూ. అంతరోపుగా ఎట్టుప్రక్కల 'ప్లేసు' అన్నిటినీ అనుభవించి మరీ పోతాడు."

"ప్లేసు లు' మాత్ర మే కాదండోయ్ 'ఫేసులు' కూడా" ఈ ఆఖరి సవరణ వెంకట్రావుది—మరుసటి రోజు శనివారం మాధురి ఆఫీసుకు రాదేమో.

ఆ ఆదివారం సాయంకాలం రమణి మాధురి ఇంటికి వెళ్లింది.

"మాధురి నిన్న పొద్దున్న బియిలుకు బ్రాంచి వెళ్లింది. అక్కడ ఇవాళ దాని ఫ్రెండ్ పెళ్లిట" అంది మాధురి వదిన సీత.

మరి రమణిగారని, సింపుగాని డిప్యూటీ మేనేజర్‌గారి టూర్ ప్రోగ్రామ్ తెలియ్య వాయెను.

సోమవారం ఆఫీసుకి కలకత్తా లేంప్‌నుండి మేనేజర్ అనంతరామన్ వచ్చేశారు. డిప్యూటీ మేనేజర్‌గారూ వచ్చేశారు. అనంతరామన్ స్టెనోగ్రాఫర్‌ని కేకలేయడం, స్టెనోగ్రాఫర్ ఏవో కాగితాలు ఎట్టుకుని పాడినిడాగా ఇటూ అటూ తిరగడం మినహా పెద్ద పనీ మేమీ లేకుండా ఆఫీసు సాగిపోయింది. కాని, మాధురి మొహంలోని క్రొత్త కళా, ఆమె నడవలోని గిత్వ మూ, అవాంతరాలూ, తెలియరాని ఒయ్యారమూ వెంటాడు దృష్టినుండి తప్పించుకోలేకపోయాయి

రమణికి జ్వరంగా వుండి నాలుగు రోజులు సెలవు పెట్టింది. కారణం తెలియక విశ్వనాథం నిరుత్సాహపడ్డాడు.

శుక్రవారం మధ్యాహ్నం మామూలు ప్రకారం రమణీ మాధురీ టిఫిను గదిలో కలుసుకున్నారు. టిఫిన్ ముగించారు.

"మాధురీ! మొన్న ఆదివారం పెళ్లిబాగుందా?" అని మామూలుగా అడిగింది రమణి.

"ఆ...." అని ఉలిక్కిపడింది మాధురి.

"అదేం....?"

"అబ్బే...అది కాదే....ఇది చూడు...." అని నిన్నటు కక్కుతున్న చూపుతో—తన చోళీ నుంచి ఒక కాగితాన్ని తీసి రమణి చేతి కిచ్చింది.

రమణి ఆశ్చర్యంతో దాన్ని చదివింది.

"ఐ. ఏ. ఎస్. ఆఫీసర్‌గా రయిన రావుగారి టూర్ ప్రోగ్రామ్, పేరుమోసిన డాక్టర్ మధుమూర్తి చెల్లెలు మాధురి శనివారం కాజయల్‌లీవూ కలవడం కాక తాళీయమూ, కాక 'కేళీ యమా? అని ఎవడో పోకిరీ వెధవ, రాడికుంక, అక్కలూ చెల్లెళ్లూ లేని దుశ్శాసనుడు రాశాడు.

"ఇలాటి పళువుల్ని చెప్పుతో కొట్టాల్దూ?" అంది మాధురి కోపంతో వణికిపోతూ.

"అయినా నీ కిదెలా వచ్చింది?"

"పొద్దున పోస్టులో ఆఫీసు కొచ్చింది!"

"ఈ వ్రాత ఎవరి దంటావూ?"

"తెలిస్తే వాడి డొక్క చీరేయనూ!"

"పోనీ దీన్ని మేనేజరుకుచూపించకూడదూ?"

"ఆ. ఏమిటీ—దీన్ని మేనేజరుకా...అబ్బే ఎందుకులే—వూరుకో రమణీ! ఈ విషయం ఎవరితోనూ చెప్పకు. ఈ మగ పళువులు ఎపుడూ ఇంతే.....నా కిలాటి ఉత్తరం రావడం కొత్త కాదులే!" అని లేచి వెళ్లింది మాధురి.

ఒకటి—మేనేజరుకు ఈ ఉత్తరం చూపించి ఇలాటి అవాంఛనీయ పరిణామాల్ని అరికట్టడం మాధురి కెందుకని ఇష్టంలేదు?

రెండు—మాధురి అన్నట్లు "మగ పళువులు ఇంతే"—అయితే ఆరు నెలలనుండీ అదే ఆఫీసులో పని చేస్తున్న తన కిలాటి ఉత్తరం ఒక్కసారయినా రాలేదేం?

—అని మథనపడుతూ టిఫిను గదిలో కూర్చుండి పోయింది రమణి.

"క్షమించండి ! టిఫినయిపోయిం దను కుంటూనూ..." అన్న విశ్వనాథం గొంతు విన్పించింది.

తత్తర పడుతూ లేచి నిల్చుంది రమణి.

"మీ కో ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరం వచ్చింది. నేను సంతకంచేసి తీసుకున్నాను—రెండఘనా మీరు రాకపోయేసరికి మీ ఆరోగ్య మేమయినా సరిలేదేమోనని—" అంటున్న విశ్వనాథాన్ని చూస్తున్న రమణికి అతడికీ, ఆదర్శ పురుషుడికీ ఆరో దూరం లేదనిపించింది.

"ఈ ఉత్తరం...." అంటూ ఉత్తరాన్ని ముందుకు జాచాడు విశ్వనాథం. అతడి చేతులు వణికాయి. అదృష్టవశాత్తు అది గమనించే స్థితిలో లేదు రమణి.

"ఓ....ఉత్తరమా....థాంక్స్" అని అందుకుంది. టిఫిను గది గుమ్మంలో నిలబడి విశ్వనాథం "...నాలుగు రోజులు సెలవు పెట్టారు....మీ ఆరోగ్యం బాగులేదటగా...." అన్నాడు లాలనగా.

కవరు చింపుతూ "అబ్బే...ఏదో బడలికా, కాస్త ఒళ్లునొప్పులూ...అంతే నండీ" అంది రమణి.

"ప్రస్తుతం ఏమీ లేదు కదండీ?"

"ఇపుడేమీ లేదులెండి" అని నవ్వుతూ అంటూ ఉత్తరం మడత నిప్పింది రమణి.

"మీరు నాల్గు రోజులు రాకబోయేసరికి సెక్షనంతా చిన్న బోయిందండీ!" అన్నాడు విశ్వనాథం నీవీ వినవడకుండా.

రమణి మొహం ఎర్రబడింది. ఆమె కాలి వేళ్లను చూస్తూ—" ఈ ఉత్తరం సామర్లకోటనుండి మా నాన్న రాశారు" అంది.

"అరె! మీ నాన్నా వాళ్లున్నది సామర్లకోటా?"

"అవునండీ!"

"నాకు తెలియదు సుమండీ! అసలింకో పది రోజుల్లో నేను రెండు వారాల సెలవుమీద మా వూరు—అదే గుంటూరు రెడుతున్నానూ. దారిలో సామర్లకోటలో మా బాబాయిని చూచి వెడదామనుకుంటున్నాను...." 'బాబాయిని చూచి వెడదామనుకోవడం' అ క్షణాన పుట్టిన ఆలోచన.

"అలాగాండి!" అంది రమణి.

"సామర్లకోటలో మీ నాన్నగారిని కలుసుకుంటూను. ఏదయినా చెప్పమంటే.. "

"అలాగేతెరండి....మరిప్పుడు నేను వెళ్తానూ" —పక్షంరోజుల తర్వాత కలకత్తా హెడ్డాఫీసు నుండి ఒక టెలిగ్రాం వచ్చింది. రెండేళ్లపాటు 'ట్రైయ్యర్ ట్రెయినింగ్'కి డిప్యూటీ మేనేజర్ రావు జర్మనీకి వెళ్లాలనీ, అర్జెంటుగా వారం రోజులలో బయలుదేరాలనీ తెలిపిం దా టెలిగ్రాం.

ఆ రోజే మాధురి పుట్టిన రోజు. ఆమె ఆఫీసుకు రాలేదు. ఈ టెలిగ్రాం విషయం తెలుసుకున్న రమణికి ఎంతో తేలిక అనిపించింది. ఆ రోజు సాయంకాలం మాధురిని అభినందించడానికి వెళ్లిన రమణి రావుగారి జర్మనీ ట్రెయినింగ్ వార్తను అందజేసింది. కానీ...ఆ వార్త ప్రభావం వేరుగా వుంటుందని రమణి కేం తెలుసూ ?

అది విన్న క్షణంనుండి మాధురి మనస్సు చెదిరిపోయింది. ఆ రాత్రెల్లా ఆమె నిద్రపోలేదు. మరునాడు ఎన్ని డెపుడు ఆఫీసు వేరుదామా అని తపించింది.

మరునా డామె ఆఫీసు చేరేసరికి—ఆ రోజు పొద్దున్న విమానంమీద రావు బొంబాయి వెళ్లిపోయాడనీ, అక్కడ మదరాసు నుండి అతడి భార్యా పిల్లలూ వచ్చి కలుసుకుంటారనీ వాళ్లందరూ కలిసి జర్మనీ వెడతారనీ—అదే ఎవిగా గోడలకి, టేబిళ్లకూ, కూర్చీలకూ వెంకట్రావు చెబుతూండడం విని.

ఆమె కుప్పగా కూలిపోయింది. 'రావు వివాహితుడు! ఇద్దరు పిల్లల తండ్రి!!'—మాధురి హృదయం చేయి ముక్కలయింది. సెలవుపెట్టి ఇంటికొచ్చింది.

తన్నగా తన గదిలో కెళ్లింది. రాత్రి ఏడింటికి వచ్చిన సీత కట్టుబట్టి తలుపు తియ్యంటేదా ఏడిచింది.

సీత "ఏమిమ్మా" అని గంటసేపు అడిగినప్పుడు రమణి ఇలా చెప్పింది.

"ఏదినా! నన్ను క్షమించు. అప్పయ్యకు అపకీర్తి తెచ్చాను. రెండు బీరువాలనిపి లగు. .." అని ఏడిచింది.

"ఇదిసరికే నాతో చెప్పి వుండకూడదమ్మా మాధురీ! ఎదుర్కొన్నదానిని నీవు ఇలా మోసపోయావే ! నింత నెత్రిదానివమ్మా!... నీ అప్పయ్యతో నే చెబుతానుగా....అయినా రెండో నెలేగా.. .అన్నయ్య అన్ని సరిదిద్దుతారులే . ఆయన ఆమాత్రం అర్థంచేసుకోగలరులే! నే చెబుతానుగా—" అని మాధురిని తన చేలుల్లోకి తీసుకుంది నల్గురి పిల్ల తల్లి సీత—

—సరిగ్గా ఆ రోజు పొద్దున్నే సామర్లకోటలో "మాకు మాత్రం ఎన్నవున్నారూ ? ఆ అమ్మాయి ఒక్కత్తే! కావాలని ఎట్టుబట్టి అక్కడ ఉద్యోగం చేస్తున్నది కానీ మాకు ఏవో రెండువూటలు తిండికేమీ కొదవలేదు. ఇదే నీవంటానా నాకు నచ్చేది! ఇక్కడ నీ బాబాయిని నేను దాగా ఎరుగుదును...ఎటూ ఆమ్మాయీ నీవూ మాదుకున్నారు, నీ రిద్దరూ ఇష్టపడితే కాదనేటంత దాండుగ్గే కాదు. అమ్మాయినో మాటమాత్రం అడగకుండా ఎలుపోతే సెలవులు గడిపి, ఇద్దరూ కలిసే లఫీసులో 'జాయిన్' అయ్యి!"

అత్యాత తన అనుభవాలను ఏకరువు పెట్టింది మాధురి. "ఏదినా! నన్ను క్షమించు. అప్పయ్యకు అపకీర్తి తెచ్చాను. రెండు బీరువాలనిపి లగు. .." అని ఏడిచింది.

"ఇదిసరికే నాతో చెప్పి వుండకూడదమ్మా మాధురీ! ఎదుర్కొన్నదానిని నీవు ఇలా మోసపోయావే ! నింత నెత్రిదానివమ్మా!... నీ అప్పయ్యతో నే చెబుతానుగా....అయినా రెండో నెలేగా.. .అన్నయ్య అన్ని సరిదిద్దుతారులే . ఆయన ఆమాత్రం అర్థంచేసుకోగలరులే! నే చెబుతానుగా—" అని మాధురిని తన చేలుల్లోకి తీసుకుంది నల్గురి పిల్ల తల్లి సీత—

అనేక రకాల కొత్త పన్నుల విధించడం జరుగుతూ వుంది. వీటివల్ల గ్రామోద్యోగుల పని పెరిగింది. రైతులకు లాండ్ రెవిన్యూ ఎంతో స్పష్టపడటం లేదు పన్నుల భారం హెచ్చింది.

ప్రస్తుతం ఈ కొత్త పన్నులు అమలులోకి వచ్చిన తర్వాత కొన్ని గ్రామాల లెక్కలు పేర కొంటాను.

గ్రామం పేరు	(సత్తెనపల్లి తాలూకాలో) లోగడ లాండ్ రెవిన్యూ డౌలు	నేటి డౌలు (1958లో)
1. పిరిపురం	10,000	16,000
2. మేరికపూడి	3,200	5000
3. పాలడుగు	8,000	11,800
4. కొర్రపాడు	9,000	17,000
5. భృగుండ	6,000	17,000
6. పొటపాసాయ పాలెం	330	650
7. రాజుపాలెం	2,200	3,500

పొట పాసాయపాలెం బోటి అగ్రహారపు గ్రామంలో వెనుకసెస్సులు మాత్రం రు 0–8–0, రు 0–10–0 చొప్పున వుండేవి. ఈనాములు శిరీలోకి మారినందున పెరిగినవి. అలానే భృగుభండ గ్రామంలాంటి శిరీ వూళ్లో అదనపు మాగాణి శిస్తు విధించినందున (ఎకరాకు 15రు.) అంతగా పెరిగింది. మొత్తంమీద తరం శిస్తు రు. 1–0–0 కి రు 02–0లు, సెస్సులు, రు. 0–0–9 చొ 1 సర్చార్జీలు, శిరీ వారి మార్పులతోపాటు వాణిజ్య పంటలపై పన్నులు గూడా కలిపితే యింకా ఎక్కువగానే పెరుగుతవి. మాదల గ్రామంలో 80 ఎకరాలు భూమిగల ఒక జాయింటు కుటుంబము భూమి శిస్తు యిదివరలో రు, 210–0–0 వుండేది. ఇందులో 16 ఎకరాలు మాన్యాలు శిరీగా మార్పు జరిగింది. కొత్తపన్నులు కలిపి రు. 360–0–0 అయినవి.వ్యాపారపంటలు రు. 60–0–0 అవుతవి. అంటే రు. 210–0–0లు కష్టిదానికి ఈవీడు రు. 420–0–0 లు రెవెన్యూచెల్లించాలి. ఇవేగాక ఎక్సయిజు పన్నులు, సేల్సుటాక్సులు, స్థానిక సంస్థల ద్వారా పంచాయతీలు జిల్లా బోర్డు పన్నులు సెస్సులు, స్టాంపుడ్యూటీ, రవాణా చార్జీల పెంపుదలలు యివన్నీ ఏవో రూపంలో ప్రత్యక్షంగానో, పరోక్షం గానో గ్రామీణ ప్రజలపై పడేవే. భూమి పన్ను పెంచనుద్దేశించే సందర్భంలో, వీటిని దృష్టియందుంచుకొనకపోతే కేవలం, భూమి పన్ను ద్వారా అదనపు ఆదాయాన్ని రాబట్టవలెననే ఒక వైపు మాత్రమే ఆలోచించి నట్లవుతుంది.

4. భూమి శిస్తుపై సర్చార్జీలు, వ్యాపార పంటల అసెస్‌మెంటు, సీటి తీర్వు, సేల్సుటాక్సు మున్నగు కొత్త పన్నులను గూర్చి పరిశీలిద్దాం.

సర్చార్జీ: 1951 జుత్రిలో సెస్సులే గాక, అప్పటి సీటితీర్వతో నవో అప్పటి మొత్తాలపైన గవర్నమెంటు సర్చార్జీ వేయాలనుకొంది. అప్పుడు మొదటి 50 రూ. పైన రు. 1–0–0–కి 4 అణాల చొప్పున తర్వాత రు. 50–400–రూ. 1–0–0 కి 0–8–0 చొ, 500 రూ. మీట రు. 1–0–0 కి 0–12–0 చొ, 500 రూ. పైన 1–0–0కి రు. 1–0–0 సర్చార్జీ స్కేల్సు వున్నవి. డెల్టాలో 4,5 ఎకరాలు, మెట్టలో 20 ఎకరాలవారు సుమారు 50రూ. శిస్తు చెల్లిస్తున్నారు. అంతకుపూర్వం శ్రీ సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో 150 రూ. పైన శిస్తు చెల్లించేవారి పైనే సర్చార్జీ అని వ్రాశారు. చిన్నమి మద్రాసు రాష్ట్రంలో 50 రూ. నుంచి 100 రూ. మినహాయించాలని కాంగ్రెస్ పార్టీ గూడా తీర్మానించింది. ఒకటి, ఐదు రూపాయలు చెల్లించేవారిపై గూడా సర్చార్జీ విధించజూచుట ఒలు కాదు. కనీసం 100 రూ. శిస్తు చెల్లించే వారిపై సర్చార్జీని మినహాయించి, ఆపై వారిపై స్కేల్సువారిగా కొంత ఏర్పాటు చేయవచ్చు. పై నుదహరించినవ్యవసాయాదాయం, విధించితే ఈ సర్చార్జీ అవసరమే వుండదు.

వ్యాపార పంటలఅసెస్‌మెంటు:—నాటువుగాకు రు. 1–0–0, వర్జీనియాకు రు. 3—0—0 మిర్చి రు. 3–0–0 చెరుకుపసుపు రు5–0–0 ప్రత్తికి వేరుసెనగకు రు. 1–0–0 లెక్కల తయారుచేశారు. పుగాకుకు ఎక్సయిజు శాఖవారు పండిన పంట మీదనే వేసేవారు. కాని ఈపన్ను విస్తీర్ణాన్ని బట్టి గూడా వేస్తున్నారు. పండినా, పండినా పరిగణలోకి తీసుకోటంలేదు.

భూసారాన్ని బట్టి తరం శిస్తు విధించుట ఎప్పుడైతే జరుగుతుందో ఆ భూముల్ల